05ATP28_05ATP28.qxd 28-11-2025 PM 10:37 Page 1



## సమస్యాత్మక గ్రామాలపై దృష్టి సారించాలి

- సిఐ రామసుబ్బయ్య



పోలీసులతో సమావేశమైన ఇన్‌చార్జ్ సిఐ రామసుబ్బయ్య

**యాడికి, నవంబర్ 28, ప్రభాతవార్త**

మండలంలోని సమస్యాతక గ్రామాలపై దృష్టి సారించాలని ఇన్‌చార్జ్ సిఐ రామసుబ్బయ్య పోలీసులకు సూచించారు. శుక్రవారం యాడికి పోలీస్‌స్టేషన్‌లో ఆయన పోలీసులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమస్యాత్మక గ్రామాలపై పోలీసులు దృష్టి సారించాలన్నారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలను రూపుమాపాలనేది పోలీసుల కర్తవ్యమని, గ్రామాల్లో గొడవలకు కారణమయ్యే వ్యక్తులకు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేయాలన్నారు. అనంతరం పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సమావేశంలో ఏఎస్‌ఐ వెంకటేష్, పలువురు పోలీసులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావుపూలే వర్ధంతి వేడుకలు

**అమడగూరు, నవంబర్ 28 ప్రభాతవార్త**




జ్యోతిరావుపూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అమడగూరు మండలం లోకోజ్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావుపూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్య యొక్క ఆవశ్యకతను సమర్థించిన మొదటి సాంఘిక సంస్కర్త జ్యోతిరావుపూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అక్కమ్మ గారి దేవాలయంలో పూజలు

**అమడగూరు, నవంబర్ 28 ప్రభాతవార్త**



అక్కమ్మ దేవతలకు పూజలు నిర్వహించిన దృశ్యం

అమడగూరు మండల పరిధిలోని రెడ్డివారిపల్లి గ్రామంలో అతి పురాతన అక్కమ్మ గారి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆలయాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని కోరారు. కేవలం మన గ్రామానికి కాకుండా ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ప్రతి శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా హాజరైన వారికి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఘనంగా మహాత్మ జోతిరావుపూలే వర్ధంతి



పూలే విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న సిపిఐ నాయకులు

**తాడిపత్రిటౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణ సిపిఐ పార్టీ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావుపూలే 135వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్త కూరగాయల మార్కెట్ ఎదురుగా ఉన్న మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ తాడిపత్రి పట్టణ కార్యదర్శి చిరంజీవియాదవ్ మాట్లాడుతూ భారత సామాజిక ఉద్యమాల పితామహుడు. అణచివేతకు గురైన వర్గాలు, మహిళలు, శూద్ర-అతిశూద్రుల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు భారత చరిత్రలో సామాజిక పునర్వ్యవస్థీకరణకు బలమైన పునాది వేశారన్నారు. అణగారిన వర్గాల విద్యోద్యమానికి శ్రీకారం చుట్టారన్నారు. 1848లో జ్యోతిరావుపూలే, తన జీవిత భాగస్వామి సావిత్రిబాయి ఫూలేతో కలిసి పూణెలో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించారన్నారు. కార్మికుల పిల్లల కోసం పలు పాఠశాలలు, రాత్రి బడులు, వితంతు శరణాలయాలు వంటి కార్యక్రమాలు చేపట్టారన్నారు. భారత మహిళా విద్యా చరిత్రలో సావిత్రిబాయి, ఫూలే దంపతులను అగ్రగాములుగా నిలిపారన్నారు. కావున ఇలాంటి మహనీయులను గుర్తు చేసుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శులు శ్రీరాములు, నాగేంద్ర, సూరి, రమణ, శ్రీనా, నాయక్, అబ్రహం, రత్నమయ్య, రంగస్వామి, బాబయ్య పాల్గొన్నారు.

## దోమల నివారణకు చర్యలు చేపట్టండి



ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న ఆర్సీపి నాయకులు

**ఓబుళదేవరచెరువు, నవంబర్ 28, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని బీసి కాలనీ, చెరువు మరవ, మదీనా మసీదు తదితర కాలనీల్లో దోమలు స్వైర విహారం చేస్తూ ప్రజలను అనారోగ్యాలకు గురిచేస్తున్నాయని వాటి నివారణకు చర్యలు చేపట్టాలని ఆర్సీపి నాయకులు శుక్రవారం తహశీల్దార్ శివరాంప్రసాద్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి శంకర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఆర్సీపి డివిజన్ కార్యదర్శి మున్నా, రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్లపై మురుగు నీటి ప్రవాహానికి అడ్డూఅదుపు లేదన్నారు. దీంతో దోమల సంతానం రోజురోజుకు పెరిగిపోతోందన్నారు. దోమ కాటుతో ప్రజలు జ్వరం, వాంతులు, విరేచనాలతో ఆసుపత్రులు పాలువుతున్నారన్నారు. దోమలు ప్రబలకుండా మురుగునీటి ప్రవాహాలపై బ్లీచింగ్ చల్లి, ఫాగింగ్ చేసి ప్రజలు రోగాల బారినపడకుండా కాపాడాలని విన్నవించారు. పంచాయితీ కార్యదర్శి శంకర్ స్పందిస్తూ రేపు ఉదయమే అవసరమైన చోట బ్లీచింగ్, ఫాగింగ్ చేయించి దోమల నివారణకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, సత్యప్ప, రమణమ్మ, రెడ్డెప్ప, వెంకటేష్, నరసింహులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీకాళికాదేవికి పంచామృతాభిషేకాలు

**తాడిపత్రిటౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త**

పట్టణంలోని వడ్లపాలెంలో వెలసిన శ్రీకాళికాదేవి అమ్మవారికి శుక్రవారం అర్చకులు వీరబ్రహ్మం ఆచార్యులు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## స్త్రీ విద్యకు ప్రాధాన్యమిచ్చిన మహోన్నత వ్యక్తిజ్యోతిరావు పూలే

- జడ్పి ఛైర్మన్ బోయ గిరిజమ్మ

**అనంతపురం సిటీ, నవంబర్ 28 ప్రభాతవార్త**



జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జడ్పి ఛైర్మన్ బోయ గిరిజమ్మ

సామాజికంగా మహిళలను చిన్నచూపు చూస్తున్న తరుణంలో స్త్రీ విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని జడ్పి ఛైర్మన్ బోయ గిరిజమ్మ కొనియాడారు. మహాత్మాజ్యోతిరావు పూలే 135వ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా పరిషత్ ప్రాంగణంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి జడ్పి ఛైర్మన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అన్నారు. మహిళా విద్య కోసం సాధికారత కోసం ఉద్యమించిన సంఘ సంస్కర్త పూలే అని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పూలే ఆశయాలను ఆచరణలో పెట్టేలా పాలన చేయాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో జడ్పి సిఇఓ శివశంకర్, ఏఓలు విజయభాస్కర్‌రెడ్డి, లెక్కల శ్రీనివాసులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండండి..అప్రతిష్టకు గురికాకండి..!



సిబ్బందికి సూచనలిస్తున్న సీఐ రామసుబ్బయ్య

**యాడికి(తాడిపత్రి), నవంబరు28, ప్రభాతవార్త**

విధుల పట్ల అప్రమత్తంగా ఉండమని, అప్రతిష్టకు గురికావద్దని పోలీసు సిబ్బందికి యాడికి ఇన్‌ఛార్జి సీఐ రామసుబ్బయ్య సూచించారు. యాడికి యూపీఎస్ సీఐగా ఇన్‌ఛార్జి బాధ్యతలు తీసుకున్న తర్వాత శుక్రవారం ఆయన స్థానిక పోలీసు స్టేషన్‌లో సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తాడిపత్రి ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి ఆదేశాల మేరకు యాడికి పోలీసులకు ఆయన పలు సూచనలు, సలహాలు అందించారు. పగలు గస్తీతో పాటు రాత్రి గస్తీ పెంచాలని, తీగల చోరీలు పెరుగుతున్న నేపథ్యంలో రైతుల భాగస్వామ్యంతో వాటిని అరికట్టేలా చర్యలు తీసుకోవాలని, విజుబుల్ పోలీసింగ్ పెరగాలని ఆయన వివరించారు. సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేస్తూ సీఐ, ఎస్సైల ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ సమాచార గోప్యత పాటించాలని, మన పరిధిలో జరిగే సంఘటనల సమాచారం ప్రతిదీ బయటకు చేరవేయొద్దని ఆయన సూచించారు. విధుల పట్ల అంకితభావం లేకపోతే మీరే సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, స్టేషన్‌కు వచ్చే వారిని గౌరవంగా చూడటం మన విధుల్లో ఓ భాగమని ఆయన అన్నారు. సమావేశంలో ఆయనతో పాటు ఎస్సై వెంకటరమణయ్య, ఏఎస్సైలు వెంకటేష్, విజయగౌరి, జమేదారు సాంబశివరావు గౌడ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## పండుగ పూటా తప్పని వేతన యాతన..!

- పారిశుద్ధ్య కార్మికులకు తప్పని పడిగాపులు




పారిశుద్ధ్య పనులు చేస్తున్న పంచాయతీ కార్మికులు

**యాడికి(తాడిపత్రి), నవంబరు28, ప్రభాతవార్త**

మన ఇంటి మనుషులు కూడా ముట్టుకోవడానికి, పట్టుకోవడానికి ఇష్టపడని మనకు సంబంధించిన అపరిశుభ్రతను తొలగించే పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి నెలా వేతన యాతన తప్పడం లేదు. యాడికి పంచాయతీ పరిస్థితి పేరుకే ప్రథమం..తీరు అథమం అనేలా తయారైంది. పారిశుద్ధ్య కార్మికులకు చెల్లించాల్సి న అరకొర వేతనాలకు కూడా నెలల తరబడి ఎదురు చూడాల్సి వస్తోంది. సకాలంలో చెల్లింపులు చేయకపోవడంతో వారంతా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. వీరిలో చాలా మంది క్రైస్తవ సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో వచ్చే క్రిస్మస్‌కైనా బకాయి వేతనాలు అన్నీ అందేనా అని ఆశగా ఎదురు చూస్తున్నారు. పారిశుద్ధ్య పనులు చేసేటప్పుడు సరైన రక్షణ సామగ్రి లేక ఒకవైపు,,అధికారులు విధించే లక్ష్యాలు సకాలంలో పూర్తిచేయాలనే ఒత్తిడి మరోవైపు వేదిస్తున్నా సాధ్యమైనంత వరకు అపరిశుభ్రతను తొలగిస్తున్నామని, అయినప్పటికీ ఏ నెలా సకాలంలో వేతనాలకు నోచుకోవడం లేదని కార్మికులు వాపోతున్నారు. నీటి సరఫరా, చెత్త తొలగింపు పనులకు సంబంధించి ఉన్న 45 మంది కార్మికులు మూడు, నాలుగు నెలల వేతనాలు పేరుకుపోయినప్పుడల్లా పంచాయతీ అధికారులను ప్రాధేయపడాల్సి వస్తోంది. గతంలో నెల నెల చెల్లింపులు జరిగేవని, మూడేళ్ల నుంచి మూడు, నాలుగు నెలలకు ఒకసారి ఏదో ఒక నెల చెల్లింపులు చేయడానికి కూడా అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో నలుగురు సిబ్బందికైతే 10 నెలలుగా వేతనాలు లేవని, మా కుటుంబాలు ఎలా గడవాలని వేదన వ్యక్తం చేస్తున్నారు. మేజర్ పంచాయతీ నిధులు విచ్చల విడిగా దుర్వినియోగమవుతున్నా పట్టించుకోని పంచాయతీ ఉన్నతాధికారులు కనీసం కార్మికుల వేతనాల విషయంలోనైనా పట్టించుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## నివాళులు అర్పించిన వైసిపి మండల కన్వీనర్



నివాళులు అర్పిస్తున్న మబ్బు అశోక్‌వర్ధన్‌రెడ్డి

**తనకల్లు, నవంబర్ 28 ప్రభాతవార్త**

తనకల్లు మండలం ముండ్లవారిపల్లి పంచాయతీ భూలేనాయక్ తాండాకు చెందిన వైఎస్‌ఆర్‌సిపి నాయకులు కె.వెంకటరమణనాయక్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న తనకల్లు మండల వైసిపి కన్వీనర్ మబ్బు అశోక్‌వర్ధన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు గ్రామానికి చేరుకుని వెంకటరమణనాయక్ కుమారుడు మునీంద్రానాయక్‌ను పరామర్శించి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రెడ్డప్ప రెడ్డి, రమేష్‌నాయక్, సూర్యనారాయణ, వార్డు మెంబర్ బాబ్జాన్, అమీర్, అబ్దుల్‌రసూల్, తదితరులు పాల్గొన్నారు.

పారా ఒలంపిక్ గేమ్స్ లో

## తలుపుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన

**తలుపుల,నవంబర్28, ప్రభాతవార్త**

కొత్తచెరువులో శుక్రవారం జరిగిన ప్రతిభావంతుల పారా ఒలంపిక్స్ ఆటల పోటీల నందు తలుపుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనపరిచారు. పరుగు పందెంలో పదవ తరగతి విద్యార్థి కార్తిక్ మొదటి స్థానం సాధించాడు. షాట్ పుట్ లో మూడో స్థానంలో నిలిచాడు. ఆరవ తరగతికి చెందిన తరుణ్ పరుగు పందెంలో రెండో స్థానంలో నిలిచాడు. ఆటల పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎం,ఈ,ఓలు వెంకట రాముడు, విజయ్ కుమార్, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా మహాత్మాజ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు



పూలే విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కందికుంట కూటమి ప్రభుత్వ నాయకులు

**కదిరి, నవంబర్ 28 ప్రభాతవార్త**

భారత సామాజిక తత్వ వేత్త జ్యోతి రావు పూలే వర్ధంతి వేడుకలను పట్టణంలో శుక్రవారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, కూటమి పార్టీ నాయకులు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా అణచివేతకు గురవుతున్న ప్రజల తరుపున జీవితాంతం పోరాడారన్నారు. అంటరాని తనాన్ని రూపు మాపడం కోసం అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని సామాజిక ఉద్యమాలు చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావుపూలే అని, పూలేను ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర రాష్ట్ర కమిషన్ డైరెక్టర్ పర్వీన్ భాను, మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నీసా బాహుద్దీన్, మున్సిపల్ వైస్ చైర్మన్లు, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు రాజశేఖర్‌రాబు, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో..** జ్యోతి రావు పూలే వర్ధంతి వేడుకలను శుక్రవారం పట్టణంలోని 20వ వార్డు శివాలయం వీధిలో అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళా సంఘం నాయకులు శాంతిబాయి, రమణమ్మ, హేమావతిల ఆధ్వర్యంలో పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అక్కులమ్మ, అంజలి, అమరావతి, లక్ష్మి, లక్ష్మిభాయి, వెంకట లక్ష్మిలు పాల్గొన్నారు.

## ప్రజా సేవలో భాగస్వాములు అవుతాం

- కమిషనరును కలిసిన వార్డు సచివాలయ నూతన కమిటీ



కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వార్డు సచివాలయ కమిటీ సభ్యులు

**అనంతపురం నవంబర్ 28 ప్రభాతవార్త**

ప్రజా సేవలో భాగస్వాములై ప్రధాన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తామని వార్డు సచివాలయం నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం నూతనంగా ఎన్నికైన అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ వార్డ్ సచివాలయం ఉద్యోగుల కమిటీ సభ్యులు కమిషనర్ బాలస్వామిని, డిప్యూటీ కమిషనర్ డాక్టర్ పావని లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అన్ని ప్రధాన సమస్యలను భవిష్యత్తులో ఎన్నికైన కమిటీ సభ్యులుగా మీ ముందుకు తీసుకొస్తుందన్నారు. కమీషనర్ కూడా ఉద్యోగ సంఘ నాయకులే కనుక నగరపాలక సంస్థలో ఎన్నికైన కమిటీకి విలువైన సలహాలు సూచనలు అందించాలని అందరూ ఒక్కటిగా ప్రజా సేవలో భాగం అవుతాం అని తెలియజేశారు. అందులో భాగంగా సచివాలయం ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు,మహిళా ఉద్యోగులకు అందించవలసిన కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయవలసిందిగా సభ్యులు కోరారు. అదేవిధంగా ప్రింటర్లు పనిచేయడం లేదని, ప్రతి సచివాలయానికి స్టేషన రీ ఇవ్వవలసిందిగా కోరడమైనది. ప్రెసిడెంట్ వీర నారప్ప జనరల్ సెక్రెటరీ వినయ్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీకాంత్ ట్రెజరర్ ముత్యాలప్ప అసోసియేట్ ప్రెసిడెంట్ జ్యోతి, ఈసీ సభ్యులు హరినాథ్ రెడ్డి, శ్రీనాథ, ప్రశాంత్, అనిల్, మృదుల, సోమశేఖర్, వెంకట సునీల్ కుమార్, మధు, పల్లవిలు అధికారులను కలిసిన వారిలో ఉన్నారు.

## పంచాయతీ సున్నపుకుంట తాండా, పడమర నడింపల్లి పంచాయతీ వడ్డిపల్లిలో రైతన్న మీకోసం




రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**నంబులపూలకుంట, నవంబర్ 28 ప్రభాతవార్త**

ఎన్‌పికుంట మండలం వెలిచెలమల పంచాయతీ సున్నపుకుంట తాండా, పడమర నడింపల్లి పంచాయతీ వడ్డిపల్లిలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశానుసారం శుక్రవారం రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ లోకేశ్వర్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ షాజహాన్, వెటర్నరీ అసిస్టెంట్ వెంకట ప్రసాద్, వెటర్నరీ అసిస్టెంట్ మహబూబ్ భాష, సచివాలయం సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ రవీంద్రనాయక్, ఉపసర్పంచ్ వెంకటయ్య, బూత్ కన్వినర్ నాగేష్, గంగి రెడ్డి, బసిరెడ్డి, పోమే నాయక్, రమణయ్య, ఓ.హరి మొదలగు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశ్వహిందు పరిషత్ ధర్మ ప్రచార ఆధ్వర్యంలో

## సంత్ ప్రశావ్ స్వామీజీల పాదయాత్ర



ప్రతి ఇంటిలోన జ్యోతిని వెలిగించిన పీఠాధిపతులు.

**నల్లచెరువు నవంబర్ 28 ప్రభాత వార్త**

నల్లచెరువు. మండల కేంద్రంలోని శుక్రవారం ఎస్సీ కాలనీ నందు పీఠాధిపతులు సంత్ ప్రశావ్ గృహ సంపర్క యాత్రను ప్రారంభించారు ఇందులో భాగంగా 120 కుటుంబాలను శ్రీ రంగనాథ ఆనందగిరి భారతి స్వామి, శ్రీ రుక్మిణి భారతీ స్వామి,శ్రీ అనంతగిరి భారతీ స్వామి ,గృహ సంపర్కం చేసారు. ప్రతి ఇంటిలో జ్యోతి వెలిగించి బొట్టు పెట్టి మెడలో ఓంకారం లాకెట్ వేశారు జిల్లా సేవా ఈ సందర్భంగా పీఠాధిపతులు మాట్లాడుతూ గ్రామ ప్రజలు హిందూ ధర్మాన్ని కాపాడుకుంటూ హిందూ మతం నుండి వేరే మతం లోకి చేరకుండా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రతి గ్రామంలోనూ ఇంటింటికి సంపర్క యాత్రను కొనసాగిస్తున్నామని. ప్రతి ఒక్కరు హిందూ దేవాలయాలను కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు నాయుడు, ,జిల్లా సహ కార్యదర్శి ముక్తాపురం రామ్మోహన్, మండల అధ్యక్షుడు ఆంజనేయులు, మండల ధర్మరక్షక్ శంకరప్ప, శ్రీరాములు సహ రామాంజనేయులు గంగాద్రి స్వామి, అంజనప్ప, పూజారి రెడ్డప్ప, ప్రశాసనిక సంపర్క్ రమణమ్మ. భక్తులు పాల్గొన్నారు

## పరిశ్రమల ఏర్పాటుకు సత్వర చర్యలు

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



పరిశ్రమల శాఖ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

**అనంతపురం, నవంబర్ 28, ప్రభాతవార్త**

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చే పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా ఆయా శాఖల అధికారులు ప్రోత్సహించి పరిశ్రమల ఏర్పాటుకు సత్వర చర్యలు తీసుకోవాలని, పరిశ్రమలు ఏర్పాటు చేసేలా మంచి వాతావరణం కలగజేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 64వ జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్టిక్ ఇండస్ట్రీస్ మరియు ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టము చేసేలా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిఎంఈజిపి పథకం ద్వారా అర్హులైన వారి నుండి నాణ్యతగల పథకాలను ఎంపికచేయాలని జిల్లా పరిశ్రమల అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీలో 2 యూనిట్లకు గాను, విద్యుత్ రాయితీలకు 3 లక్షల 84 వేల 860 రూపాయలు, వడ్డీ రాయితీ కింద 4 యూనిట్లకుగాను 4 లక్షల 68 వేల 806 రూపాయలు, పెట్టుబడి రాయితీ కింద 11 యూనిట్లకు గాను, 3 కోట్ల 88 లక్షల 29 వేల 330 రూపాయలు సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. సింగిల్ విండో పోర్టల్ లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయంలో ఆమోదించాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమల స్థాపనకు ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి విరివిగా రుణాలు మంజూరు చేయించాలని ఎల్డిఎంని ఆదేశించారు. ఏపిఐఐసి పారిశ్రామికవాడలలో ఇంకా ఉత్పత్తి ప్రారంభించని యూనిట్లను వెంటనే ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని జెడ్‌ఎం ఏపిఐఐసిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస యాదవ్, జిల్లా పరిశ్రమల శాఖ ఎడి రాజశేఖర్ రెడ్డి, డీఆర్డీఏ పిడి శైలజ, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, డిటిసి వీర్రాజు, మెప్మా పిడి విశ్వజ్యోతి, బీసీ వెల్ఫేర్ లేడీ కుష్బూ కొఠారి, వ్యవసాయ శాఖ ఏఓ వంశీకృష్ణ, కమర్షియల్ ట్యాక్స్ ఏసిటీవో కృష్ణారెడ్డి, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, ఏపీఐఐసి డిజెడ్‌ఎం నాగకుమార్, డిఎస్డిఒ ప్రతాప్ రెడ్డి, ఫ్యాప్సీ ప్రతినిధి శేషాంజనేయులు, ఫ్యాప్సియ ప్రతినిధి నాగరాజు, కెనరా బ్యాంకు ఎల్డిఎం నరేష్ రెడ్డి, డిక్కీ ప్రతినిధి నరసింహులు, హ్యాండ్లూమ్ ఎడి వరప్రసాద్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం పిల్లల బరువులను పర్యవేక్షించాలి

- పిల్లల ఎత్తు, బరువు నమోదులో తేడాలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటాం
- ఐసిడిఎస్ శాఖ సమీక్షలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



ఐసిడిఎస్ శాఖ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్



సమావేశంలో పాల్గొన్న అంగన్వాడీ కార్యకర్తలు సీడీపీఓలు మరియు సూపర్వైజర్లు

**అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 28 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో శుక్రవారం జిల్లా మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐసిడిఎస్ పరిధిలో అంగన్వాడి కార్యకర్తలు 37 మంది సహాయకులు 81 మంది ఇతర డిపార్టుమెంటులో ఉన్న ఖాళీలు అన్ని భర్తీ చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానమంత్రి మాతృ వందన యోజన అమలుపై సెక్టార్ మీటింగ్లను నిర్వహించి శిక్షణ ఇవ్వాలన్నారు. సప్లమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రాం కింద ఆలస్యం కాకుండా కోడి గుడ్లను సరఫరా చేయాలన్నారు. తాడిపత్రి, అనంతపురం అర్బన్, సింగనమల పరిధిలో నవంబర్ నెలకు సంబంధించి సరైన సమయంలో గుడ్లను సరఫరా చేయలేదని సిడిపిఓలు తెలపగా, సకాలంలో కోడిగుడ్లను సరఫరా చేస్తే బిల్లు సకాలంలో అప్లోడ్ చేయడం జరుగుతుందని, ఆన్లైన్ మరియు ఆఫ్ లైన్ లో లబ్దిదారుల నమోదు ఒకేవిధంగా ఉండాలని, సీడీపీఓలు మరియు సూపర్వైజర్లు నిత్యం పిల్లల బరువులను పర్యవేక్షించాల న్నారు. తక్కువ బరువు ఉన్న పిల్లలను ఎన్‌ఆర్సి లో చేర్పించాలని, తల్లితండ్రులకు పిల్లల ఆరోగ్యం గురించి అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో. పిడి కూడా తనిఖీలలో ఎక్కడైనా తప్పులు ఉంటే సంబంధిత సిబ్బందికి మెమోలు ఇవ్వాలన్నారు. పిల్లల ఎత్తు, బరువు మెజర్మెంట్ పక్కాగా ఉండాలన్నారు. ప్రీ స్కూల్ నందు పిల్లల నమోదు తక్కువ లేకుండా అందరు హాజరు అయ్యేలా చూడాలని, సీడీపీఓలు మరియు సూపర్వైజర్లు ఆకస్మిక తనిఖీలు చేయాలన్నారు. టిహెచ్‌ఆర్ డిస్ట్రిబ్యూషన్ లో లోటుపాట్లు లేకుండా సకాలంలో కిట్స్, మిల్క్, మరియు గుడ్లు అన్ని సరపరా చేయాలని కాంట్రాక్టర్స్ కి మరియు డిఎస్ఓని ఆదేశించారు. బాలసంజివని యాప్ మరియు పోషణ్ ట్రాకర్ అప్లికేషన్స్ లో పిల్లలకు గ్రోత్ ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. ప్రాజెక్ట్ వారిగా సూపర్వైజర్స్ గత నెల రోజులుగా ఎంతమంది పిల్లలకు హోం విజిట్స్ నిర్వహించారు అని అడిగి తెలుసు కున్నారు. ప్రతినెల జరిగే రివ్యూ మీటింగ్ లో ఖచ్చితంగా గ్రోత్ కి సంబంధించిన డేటా తీసుకుని రావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి అరుణకుమారి, సిడిపివోలు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కేవలం వంద రూపాయలతో 5లక్షల బీమా కల్పించిన ఏకైక పార్టీ టీడీపీ ప్రభుత్వం



ప్రమాద బీమా పత్రము అందజేస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**నల్లచెరువు నవంబర్ 28, ప్రభాతవార్త**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో నల్లచెరువు మండల పరిధిలోని కే.పులకుంట గ్రామానికి చెందిన షేక్ షకీర్ ప్రమాదంలో మరణించడంతో టీడీపీ సభ్యత్వం ఉండటంతో 5లక్షల ప్రమాద బీమా అములు కావడంతో ఈ మొత్తాన్ని షేక్ . షాకిర్ భార్య మస్తాన్ బికు, బీమా పత్రం అందజేసిన ఎమ్మెల్యే అందజేశారు ఈ ప్రమాద బీమా ను అమలు చేసిన సీఎం చంద్రబాబు ,నాయుడుకు నారా లోకేష్ గారికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజశేఖర్, క్లస్టర్ ఇంచార్జీ గుత్తా ప్రసాద్,తెలుగుయువత నాయకులు సతీష్ చౌదరి,మైనార్టీ నాయకులు అబ్దుల్ పాల్గొన్నారు.

# ఆధార్, మొబైల్ నంబర్ మ్యాపింగ్ రెండు రోజుల్లో పూర్తి కావాలి..!

-పట్టణాన్ని శుభ్రంగా ఉంచడానికి ఇంటింటికీ చెత్త సేకరణ పకడ్బందీగా జరగాలి-పారిశుద్ధ్య పనులు తనిఖీలో జిల్లా పంచాయతీ అధికారి నాగరాజునాయుడు-చెత్తతో సంపద తయారీ కేంద్రం పరిశీలించి నిర్వహణ మెరుగునకు ఆదేశం-ఇంటి పన్నులు, షాపింగ్ కాంప్లెక్స్‌లకు అద్దె చెల్లింపులపై సిబ్బందితో ఆరా





మార్కెట్‌యార్డు వద్ద రోడ్డు ప్రక్కనగల చెత్త దిబ్బలను పరిశీలిస్తున్న డీపీవో నాగరాజునాయుడు, ప్రైవేటు బస్టాండులో పూల వ్యాపారితో మాట్లాడుతున్న డీపీవో , చెత్తతో సంపద తయారీ కేంద్రంలో తొట్టెలను పరిశీలిస్తున్న డీపీవో

**ఉరవకొండ, నవంబరు 28 ప్రభాతవార్త**

స్వర్ణ పంచాయతీ వెబ్‌సైట్‌లో ఇంటి యజమాని ఆధార్, మొబైల్ ఫోన్ నంబర్ల మ్యాపింగ్ రెండు రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) నాగరాజు నాయుడు సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఆయన ఉరవకొండ పట్టణంలో పర్యటించారు. మ్యాపింగ్ ప్రకియలో ఉరవకొండ పంచాయతీ వెనుకబడి ఉందన్నారు. మ్యాపింగ్ పూర్తి అయితేనే నేరుగా ఇంటి యజమానే ఇంటి పన్నును ఆన్‌లైన్ ద్వారా చెల్లించడానికి వీలుంటుందని ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఇప్పటివరకు మ్యాపింగ్ చేయించుకోని ఇంటి యజమానులు తమ ఆధార్, మొబైల్ నంబర్లను పంచాయతీ కార్యాలయంలో అందించి మ్యాపింగ్ చేయించుకోవాలని సూచించారు. ప్రైవేటు బస్టాండులోని పంచాయతీ స్టాల్స్‌ను సందర్శించిన డీపీవో అద్దెలు చెల్లింపులపై ఆరా తీశారు. అంతకు మునుపు పట్టణంలో జరుగుతున్న ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. బస్టాండు, క్లాక్‌టవర్ కూడలి తదితర ముఖ్య ప్రదేశాల్లో వ్యాపారులు చెత్తా చెదారం, ఇతరత్రా వ్యర్థాలను రోడ్డుపై పారబోయకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా పలువురు చిరు వ్యాపారులను పలుకరించిన డీపీవో వారికి పలు సూచనలు చేశారు. వ్యక్తిగత, ఇంటి శుభ్రతను ఎలాగైతే పాటిస్తామో అలాగే పట్టణం కూడా పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవడం మన బాధ్యతని విస్మరించరాదన్నారు. గుంతకల్లు రోడ్డులో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో రోడ్డుకు ఇరుప్రక్కలగల చెత్త దిబ్బలు, వ్యర్థాలను పరిశీలించి వాటిని శుభ్రం చేయించాలని ఆదేశించారు. చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి నిర్వహణ మరింత మెరుగుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పి.సతీష్‌బాబు, మేజర్ గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి ఏ.గౌస్‌సాహెబ్, స్వచ్ఛభారత్ మండల కో ఆర్డినేటర్ యం.జయప్రకాష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ, వ్యక్తిగత గొడవలు కూడా పరిటాల సునీతకు ఆపాదిస్తారా

- మాట్లాడేటప్పుడు, వార్తలు రాసేటప్పుడు బుద్ధి ఉండాలి
- వైసీపీ, ఆ పార్టీ కర పత్రికపై టీడీపీ నాయకుల ఆగ్రహం
- మంగాపురం అంగన్వాడీ హెల్పర్ విషయంలో వాస్తవాలు తెలుసుకోవాలని హితవు



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

**రామగిరి, నవంబర్ 28 ప్రభాతవార్త**

రాప్తాడు నియోజకవర్గంలో ఏ ఇంట్లో గొడవ జరిగినా.. ఎవరు వ్యక్తిగతంగా గొడవ పడ్డా దానిని పరిటాల సునీతకు ఆపాదిస్తున్నారని రామగిరి మండల టీడీపీ నాయకులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ కరపత్రికలో వచ్చిన కథనం మీద వారు తీవ్రంగా స్పందించారు. మంగాపురంలో అంగన్వాడీ హెల్పర్ ఇంద్రజపై దాడి చేశారని ఆమెను రాజీనామా చేయాలని టీడీపీ నాయకులు ఒత్తిడి చేస్తున్నారంటూ చేసిన ఆరోపణల మీద వారు ఘాటుగా స్పందించారు. గ్రామంలో గొల్ల ఇంద్రజ, గొల్ల శ్రీనివాసులు కుమారుడు గొల్ల విష్ణు కుటుంబానికి మధ్య వ్యక్తిగత గొడవలు ఉన్నాయన్నారు. ఈనేపథ్యంలో ఇటీవల రెండు కుటుంబాల వారు గొడవలు పడ్డారన్నారు. అయితే ఇదంతా టీడీపీ నాయకులు అంగన్వాడీ హెల్పర్ పోస్టు కోసం చేశారని, కథనం వండి వార్చారన్నారు. పైగా దీనిని మహిళపై జరిగిన దాడిగా ఎలా చెబుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి దానిని ఎమ్మెల్యే పరిటాల సునీత, ఆమె కుమారుడు శ్రీరామ్ కు అంటగడుతూ దుష్ప్రచారం చేయడం పరిపాటిగా మారిందన్నారు. గతంలో కూడా ఏడుగుర్రాలపల్లిలో ఒక దళిత బాలికపై దారుణం జరిగితే.. దానిని కూడా పరిటాల సునీత వర్గీయులంటూ విష ప్రచారం చేశారన్నారు. ఆ బాలిక కుటుంబంపై గత వైసీపీ ప్రభుత్వం నుంచే దాడి జరిగిందన్నారు. దీనిని కప్పిపుచ్చుకునేందుకు పరిటాల కుటుంబం పై దుష్ప్రచారం చేశారన్నారు. ఈ కేసులో పోలీసులు నిందితులందర్నీ అరెస్ట్ చేశారన్నారు. అలాగే పాపిరెడ్డిపల్లిలో జరిగిన సంఘటనను కూడా తమ రాజకీయాలకు వాడుకుంటూ పైశాచిక ఆనందం పొందారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో నియోజకవర్గంలో ఎన్ని అరాచకాలు జరిగాయో అందరికీ తెలుసన్నారు. చిన్న మాట మాట్లాడినా లేదా చేయని వాటికి కూడా బీసీలు, ఎస్సీలపై దాడులు చేశారని అక్రమ కేసులు పెట్టించారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా పార్టీలతో సంబంధం లేకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రకాష్ రెడ్డి సోదరులు గత ఐదేళ్లలో చేసిన దుర్మార్గాలను ప్రజలెవరు మర్చిపోలేదన్నారు. ప్రతి చిన్న విషయానికి పరిటాల కుటుంబాన్ని బాధ్యుల్ని చేస్తూ ప్రకాష్ రెడ్డి అతని బ్యాచ్, వారి కర పత్రిక చేస్తున్న విష ప్రచారాలను ఇప్పటికైనా మానుకోవాలని లేకుండా మీకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# చెరువులోని మట్టి కర్ణాటక ప్రాంతాలకు తరలింపు


- ఒకవైపు ఇసుక..మరోవైపు మట్టి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న పట్టించుకునేవారు ఏరీ..!
- సువర్ణ ముఖి నదిలో ఇసుక ఇంకి పోతోంది..మట్టి మాయమవుతోంది..

**అగళి, నవంబర్ 28 ప్రభాతవార్త**

అగళి మండలంలోని కణిజ సంపదను దోచి ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. అగళి సువర్ణముఖి నది నుంచి ఇసుక ఉచితం అనే పేరున అడ్డంగా పెట్టుకుని ఇక్కడి ఇసుకను రాత్రి వేళల్లో కర్ణాటక ప్రాంతాల్లో ఇసుకను డంప్ చేసి అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్న, అలాంటి వారిపై చర్యలు లేవని ప్రజలు విమర్శిస్తున్నారు. కర్ణాటక రాష్ట్రంలో చెన్ననకుంటే, పి.బ్యాడిగెర సమీపం, గాయత్రి కాలనీ సమీపంలో ఇసుకను తరలించి డంప్ చేసి అమ్ముకుంటున్నా పట్టించుకునే వారు లేరని సంబంధిత అధికారులను ప్రజలు విమర్శిస్తున్నారు. అగళి మండలంలో సువర్ణ ముఖి నది దాదాపు 7 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంది దానిలో విలువైన ఇసుక ఉన్నా ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తున్న దాన్ని ఇతర ప్రాంతాలకు తరలించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అగళి మండలానికి దాదాపు 2806 ఇళ్లు మంజూరు అయ్యాయి. ఇంకా పనులే ప్రారంభం కాలేదు, ఉన్న ఇసుకను అప్పుడు దోచేశారు. ఇది కాక రామనపల్లిలోని చెరువులోని విలువైన మట్టిని కర్ణాటక ప్రాంత గ్రామాలకు వక్క చెట్ల కోసం తోలుతూ మట్టిని మెక్కుతున్నారని ఇలా మండలంలో ఒకపక్క ఇసుక, మరోపక్క మట్టిని యదేచ్ఛగా మాయ చేస్తున్నారని ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# రైల్వే ఉద్యోగి భార్య ఆత్మహత్య

**గుత్తి, నవంబర్ 28 ప్రభాతవార్త**



వివాహిత ఆత్మహత్య చేసుకున్న దృశ్యం

గుత్తి ఆర్ఎస్‌లోని రైల్వే ఇనిస్టిట్యూట్ సమీపంలో ఉన్న రైల్వే క్వార్టర్స్‌లో నివాసం ఉండేజ్యోతి(23) అనే వివాహిత శుక్రవారం తమ ఇంటిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాహుల్‌కుమార్ స్థానిక రైల్వే షెడ్డులో లోకో పైలట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఆయన డ్యూటీకి వెళ్ళిన సమయంలో అతడి భార్య జ్యోతి ఈ అఘాయిత్యానికి పాల్పడింది. ఇందుకు గల కారణాలు తెలియరాలేదు. ఈ సంఘటనపై సిఐ రామారావు ఆధ్వర్యంలో ఎస్ఐ సురేష్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దేశంలో సాంఘిక సంస్కరణలకు ఆధ్యుడు మహాత్మ జ్యోతిబాపూలే.

బీసీవి అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ

**పెనుకొండ నవంబర్ 28 ప్రభాతవార్త**



జ్యోతిబాపూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ వి బృందం

దేశంలో సాంఘిక సంస్కరణలకు ఆధ్యుడు మాత్మ జ్యోతిబాపూలే అని బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ కూడలి నందు బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా బీసీవి అధ్యక్షులు శివరామకృష్ణ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే 18వ శతాబ్దంలో ఆనాటి సాంఘిక దురాచారాలను,వర్ణవ్యవస్థను, సాటి మనిషిని మనిషిగా చూడని సమాజాన్ని మార్చడానికి తన జీవితకాలం పోరాడుతూ ఈ దేశ ప్రజల చేత మహాత్మా అని పిలిపించుకున్న గొప్ప మానవతావాది మహాత్మ జ్యోతిబాపూలే. ఆనాడు విద్య యొక్క ప్రాధాన్యత గుర్తించిన మహాత్మ జ్యోతిబాపూలే, కొన్ని వర్గాలకే పరిమితమైన విద్యను అందరికీ అందుబాటులో తీసుకురావాలనే దృఢ సంకల్పముతో శూద్రులు, అతిశూద్రులకు కూడా విద్యను అందుబాటులోకి తీసుకొచ్చి శూద్రులు అతిశూద్రులు పాలిట సరస్వతీపుత్రుడైనాడు. హీనంగా ఉన్న మహిళల పరిస్థితులు గమనించిన పూలే మహిళలకు కూడా విద్య అందుబాటులో ఉండాలని మహిళల కోసం ఈ దేశంలో మొట్టమొదటిసారిగా పాఠశాలలు నెలకొల్పిన ఘనత మహాత్మ జ్యోతిబాపూలే దంపతులకు దక్కుతుంది. వర్ధంతి కార్యక్రమాన్ని బిసివి ఆధ్వర్యంలో నిర్వహించడం సంతోషంగా ఉందని శివరామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి రవికుమార, గౌరవ సలహాదారు నరసింహులు, ట్రెజరర్ రామాంజనేయులు, ఉమ్మడి జిల్లాల ఉపాఉపాధ్యక్షుడు తిరుపతయ్య, శ్రీ సత్య సాయి జిల్లా ఉపాధ్యక్షులు కొల్లప్ప,పెనుగొండ మండల అధ్యక్షుడు శివ, నియోజకవర్గం ఉపాధ్యక్షుడు శెట్టిపల్లి తులసి, నియోజకవర్గ సంయుక్త కార్యదర్శి గుట్టూర్ రామంజి, జిల్లా గౌరవ సలహాదారులు లక్ష్మణ్ నాయక్ , జిల్లా యువ అధ్యక్షుడు శశి, ఉపాధ్యక్షుడు పవన్ కుమార్, హరిపురం నరసింహులు, ఎస్సీ కాలనీ యూత్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా మ్యాపింగ్ గడువులోపు పూర్తి చేయండి




యాప్లో ఎలా నమోదు చేయాలో వివరిస్తున్న ఆర్డీఓ మహేష్

**బత్తలపల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త**

ఓటరు జాబితా మ్యాపింగ్ను గడువులోగా పూర్తి చేయాలని ధర్మవరం ఆర్డీఓ మహేష్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలకు చెందిన బీఎల్ఎలు, సూపర్వైజర్లు, అధికారులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల్లో మ్యాపింగ్ ప్రక్రియ చాలా అధ్వానంగా ఉందన్నారు. ఇప్పటి వరకు బత్తలపల్లిలో 28. తాడిమర్రిలో 29, ముదిగుబ్బలో 23 శాతం ప్రక్రియ మాత్రమే పూర్తి అయిందన్నారు. మిగిలిన శాతంను మీకిచ్చిన గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. 2002లో ఓటరు జాబితాలో ఉన్నవారు 2025 ఓటరు జాబితాతో మ్యాపింగ్ చేయాల్సి ఉందన్నారు. దీనిపైన ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సక్రమంగా జరగాలని ఆదేశించారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. అనంతరం యాప్ ఎలా మ్యాపింగ్ చేయాలో విశదీకరించారు. ఈ సమావేశంలో బత్తలపల్లి డిప్యూటి తహసీల్దార్ షణ్ముక్ కుమార్. తాడిమర్రి, ముదిగుబ్బ తహసీల్దార్లు భాస్కరరెడ్డి. నారాయణస్వామిలతో పాటు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# సోమందేపల్లిలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర



స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ర్యాలీ లో అధికారులు ,నాయకులు

**సోమందేపల్లి నవంబర్ 28 ప్రభాతవార్త**

మండలంలోని స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర అనే నినాదాలతో పట్టణ పురవీధుల్లో ర్యాలీ చేపట్టారు పంచాయతీ సిబ్బంది పట్టణ పురవీధులు శుభ్రంగా చెత్తాచెదారాలను తొలగించారు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యం సురక్షితం అని తెలియజేశారు స్థానిక పొడి చెత్త తడి చెత్త ఏర్పాటు షెడ్లలో చెత్త నుండి సంపద సృష్టించే వాటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు అధికారులు నాయకులు వివిధ రకాల పై అవగాహన ప్రతి ఒక్కరు పెంపొందించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , తెలుగుదేశం హిందూపూర్ పార్లమెంట్ కార్యదర్శి నీరగంటి చంద్ర, మండల కన్వీనర్ వెంకటేష్, టౌన్ కన్వీనర్ వడ్డే సూరి, డిప్యూటీ ఎంపీడీవో ప్రేమ్ కుమార్ మండల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్

**ధర్మవరం రూరల్ నవంబర్ 28 ప్రభాతవార్త**

పట్టణంలోని మార్కెట్ యార్డు నందు ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం తనిఖీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్ల భద్రతకు తీసుకుంటున్న జాగ్రత్తలను ఆయన సమీక్షించారు. గోడౌన్ వద్ద సీసీ కెమెరా వ్యవస్థ, ఫైర్ సేఫ్టీ, 24 గంటల భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంల భద్రతలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని భద్రతా నిబంధనలపై అధికారులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, ఎమ్మార్వో సురేష్ రాజకీయ పార్టీల ప్రతినిధులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి హెల్పర్ ఇంద్రజ పై దాడీ చేసిన వారిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి.సిఐటీయూ..




ఇంద్రజ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి. సిఐటియు నాయకులు.

**మడకశిర టౌన్ నవంబర్ 28 ప్రభాతవార్త.**

సత్యసాయి జిల్లా రామగిరి మండలం మంగాపురం గ్రామంలో అంగన్వాడీ హెల్పర్ గా పని చేస్తున్న ఇంద్రజ పై దాడి చేసిన తెలుగుదేశం కార్యకర్తలు శ్రీనివాసులు, విష్ణు, ఓబయ్యలను తక్షణమే అరెస్ట్ చేయాలని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీదేవి, ఉషారాణి, పద్మావతి, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జడ్పీ. శ్రీనివాసులు, జి.ఎల్. నరసింహులు ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు.అధికార పార్టీ అండతో శ్రీనివాసులు విష్ణు అతని కుటుంబ సభ్యులు ఐదు సంవత్సరాలుగా పనిచేస్తున్న అంగన్వాడీ హెల్పర్ పై రాజీనామా చేయమని ఒత్తిడి చేయడం, అధికార మదంతో మహిళ అనే స్పృహ కూడా లేకుండా విచక్షణ కోల్పోయి దాడి చేయడం దుర్మార్గమన్నారు. జిల్లా ఎస్పీ స్పందించి వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అంగన్వాడీలపై రాజకీయ వేధింపులు ఆపకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు బాబ్జాన్, రామాంజనేయులు, రవి పాల్గొన్నారు.

# విత్తన వేరుశనగ పంపిణీ

**వజ్రకరూరు నవంబర్ 28 ప్రభాతవార్త**



ఏవో మధుకర్

రబీ సీజన్ లో నీటి ఆధారం(బోరు బావులు) కింద వేరుశనగ సాగు చేసే రైతులకు 40 శాతం సబ్సిడీతో వేరుశనగ విత్తనాన్ని పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి మధుకర్ తెలిపారు. మండలానికి రే6 రకము 600 క్వింటాళ్లు గిదిబిళీ1694(విశిష్ట) రకానికి సంబంధించి 200 క్వింటాళ్లను కేటాయించినట్లు తెలిపారు. క్వింటా పూర్తి ధర రూ. 9200 కాగా రాయితీ రూ. 3680 పోను రైతు రూ. 5520 చెల్లించాల్సి ఉంటుందన్నారు. విత్తనం కావాల్సిన రైతులు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు లింక్ అయిన మొబైల్ నెంబరు తీసుకుని రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించాలని రైతులకు సూచించారు.

# రైల్వే భద్రతలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బాధ్యత..

రైల్వే డివిజన్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా..



ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ పాల్గొన్న డిఆర్ఎం గుప్త

**గుంతకల్ రైల్వే నవంబర్ 28. ప్రభాత వార్త..**

గుంతకల్ రైల్వే డివిజనల్ లో మల్టీడిసిప్లినరీ డివిజనల్ ట్రైనింగ్ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో స్టేషన్ మాస్టర్లు మరియు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు మరియు మేనేజర్ల భద్రతా సదస్సుకు హాజరయ్యారు. ఈ సమావేశంలో గుంతకల్ డివిజనల్ రైల్వే మేనేజర్ మాట్లాడుతు సిబ్బంది అంకితభావంతో పనిచేసినందుకు వారిని అభినందించారు ప్రస్తుత సంవత్సరంలో ఈ విభాగం 14 సందర్భాలలో 100 సమయపాలన సాధించిందని ఆయన పేర్కొన్నారు. అర్థవంతమైన కాలానుగుణ తనిఖీలు నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన పునరుద్ఘాటించారు. మరియు రోజువారీ కార్యకలాపాలలో షార్ట్‌కట్‌లను నివారించాలని సిబ్బందిని కోరారు. జట్టుకృషి విలువను తెలియజేస్తూ సంస్థాగత లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని గుంతకల్ రైల్వే డివిజన్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా తెలిపారు ఈ సమావేశంలో గుంతకల్ సీనియర్ డి వో యం శ్రావణ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బీఎస్పీ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే వర్ధంతి వేడుకలు

**గుంతకల్లు, నవంబర్ 28 ప్రభాతవార్త**

బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిబాపూలే 135వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు బోయ రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ బైనేని శ్రీనివాసరాజు మాట్లాడుతూ తన పడకగదినే పాఠశాలగా మార్చి తన భార్య సావిత్రిబాయి చేత దళిత, బడుగు, బలహీన వర్గాల వారికి అక్షర జ్ఞానం నేర్పిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని కొనియాడారు. పెత్తందారులకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేసి అంటరానితనాన్ని రూపుమాపాడని గుర్తు చేశారు. సమాజ నిర్మాణం కోసం కృషి చేసిన సంఘసంస్కర్త వైతాళికుడు జ్యోతిబాపూలే అని పేర్కొన్నారు. అంతకుముందు ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు జమిని, నాయకులు విల్సన్‌బాబు, సుధాకర్, సాజిదాబేగం, పరుశురాం, రామచంద్రప్ప, తదితరులు పాల్గొన్నారు.



జ్యోతిబాపూలే చిత్రపటం వద్ద నివాళుల ర్పిస్తున్న నాయకులు

# ఏపీ గిరిజన వసతి గృహంలో అస్వస్థత ఘటనపై వైద్య బృంద పరిశీలన లోపాలపై సూచనలు

**శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) నవంబర్ 26 ప్రభాతవార్త:**

ఏపీ గిరిజన సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై గోరంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి 26న వసతి గృహాన్ని సందర్శించి నివేదిక సమర్పించారు. మొత్తం 165 మంది విద్యార్థుల్లో నలుగురు వర్షిని, జాహ్నవి, భానుప్రియ, జాహ్నవి జ్వరం, వాంతులు, విరేచనాలు, గొంతు ఇన్‌ఫెక్షన్ లక్షణాలతో ఉన్నట్లు గుర్తించారు. వీరికి తక్షణ చికిత్స అందించగా, ముగ్గురికి ఐవీ ద్రవాలు పెట్టినట్లు పేర్కొన్నారు.పరిశీలనలో వసతి గృహంలో నీటి లీకేజీలు, అశుభ్ర మరుగుదొడ్లు, వంటసామగ్రి పరిశుభ్రత లోపం, ఫుడ్ చార్ట్ నిర్వహణ లేకపోవడం, సిబ్బంది కొరత, వాచ్మెన్ వంటశాలలో సహాయకుడిగా పనిచేయడం వంటి లోపాలు బయటపడ్డాయని నివేదిక పేర్కొంది.వైద్య అధికారి ప్రతి మూడు రోజులకు బ్లీచింగ్ నిర్వహించడం, విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, నీటి నిల్వ ప్రదేశాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి, వంటశాల కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించడం, చెత్తను రోజూ తొలగించడం వంటి చర్యలను వసతి గృహ అధికారులకు సూచించారు. వారానికి ఒకసారి నీటి నమూనాల పరీక్ష, ఓపి స్క్రీనింగ్ కొనసాగుతున్నాయని వివరించారు.ప్రస్తుతం అస్వస్థతకు గురైన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని, వసతి గృహంలో ఉన్న లోపాలను అత్యవసరంగా సరిదిద్దాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఫైరోజా బేగం ఆదేశించారు.

# ధర్మవరంలో ప్రైవేటు ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు...!

**ధర్మవరం,నవంబర్ 28,ప్రభాతవార్త**



నూతన కమిటీని ప్రకటిస్తున్న కమిటీ సభ్యులు

ధర్మవరం ప్రైవేట్ మెడికల్ ల్యాబ్ ఓనర్స్ అండ్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసినట్టు అసోసియేషన్ ప్రెసిడెంట్ దినేష్ బాబు, జనరల్ సెక్రెటరీ కె.ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులు నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినదని. అంతేకాకుండా ఈ అసోసియేషన్ తరుపున ల్యాబ్ టెక్నీషియన్స్ కి రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఉచితంగా యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పాలసీలు చేయించడం జరిగినదని. ఈ పాలసీ విధానంలో ఎవరైనా ప్రమాదంలో గాయపడినా, పాలసీదారుడుని కోల్పోయినా ఆ ల్యాబ్ టెక్నీషియన్ కుటుంబానికి 15 లక్షల రూపాయలు వచ్చేవిధంగా ఉచితంగా అసోసియేషన్ తరుపున ఈపాలసీ చేయించడం జరిగినదని.. అసోసియేషన్ అధ్యక్షులు దినేష్ బాబు జనరల్ సెక్రెటరీ కె ప్రకాష్ మరియు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ప్రెసిడెంట్ గా ।.దినేష్ బాబు, జనరల్ సెక్రెటరీ ప్రకాష్,ట్రెజరర్ రవి,వైస్ ప్రెసిడెంట్‌గా నారాయణస్వామి, సెక్రెటరీలు హరి. గంగా భవాని, జాయింట్ సెక్రెటరీలుగా నవీన్ ,కిషోర్ మరియు ఈ సీ మెంబర్లను ఎన్నుకోవడం జరిగినదని తెలిపారు.

# వెరిఫికేషన్‌ల పేరుతో వేధింపులు సరికాదు

-కౌన్సిలర్ కురుబ లింగన్న



కౌన్సిలర్ కురుబ లింగన్న

**గుంతకల్లు, నవంబర్ 28 ప్రభాతవార్త**

దివ్యాంగులు, వికలాంగులను అధికారులు వెరిఫికేషన్‌ల పేరుతో వేధింపులకు గురి చేయడం సరికాదని కౌన్సిలర్ కురుబ లింగన్న అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సదరం క్యాంపుల్లో 100 శాతం పర్సెంటేజ్ ఉన్న లబ్ధిదారులను వెరిఫికేషన్‌కు హాజరుకావాలని ప్రభుత్వం నోటీసులు జారీ చేసి మానసిక వేదనకు గురి చేస్తోందన్నారు. శ్రీకాళహస్తి, శ్రీశైలం లాంటి సుదూర ప్రాంతాలకు విచారణకు పిలవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తమ వార్డులో బ్రెయిన్ డెడ్‌తో ఇబ్బంది పడుతున్న ఓ లబ్ధిదారుడికి శ్రీకాళహస్తికి విచారణకు పిలిచారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగకుండా చూడాలని ఆయన కోరారు.

# బుక్కపట్నం చెరువులోని విష పూరితమైన నీటిని తొలగించండి

చెరువులో పూడిక మట్టిని రైతులు పంటల కు వినియోగించిన చర్యలు

**కొత్తచెరువు నవంబర్ 28 ప్రభాతవార్త**



ఎమ్మెల్యే, మాజీ మంత్రికి వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

శ్రీ సత్య సాయి జిల్లా బుక్కపట్నం చెరువు నీరు ఎక్కువ సంవత్సరాలు పాటు నిల్వ ఉండడంతో చెరువులో నీరు పూర్తిగా విషం పూరితమవుతున్నాయని వాటిని రబీ సీజన్ కాలంలో పంట పొలాలకు ఉపయోగించాలి. ఆ నీటిని పూర్తిగా తొలగించాలని శుక్రవారం సాలమ్మ గారి శివప్రసాద్ కొంతమంది రైతులతో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షులు, బసన్న గారి నవీన్ కుమార్ దృష్టికి వినతి పత్రం ద్వారా విన్నవించారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ బుక్కపట్నం చెరువులో నీరు దీర్ఘకాలంగా నిలువ ఉండడంతో పాటు చెరువులోకి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డ్రైనేజీనీరు కొత్తచెరువు గ్రామాలలో కొన్నిచోట్ల మురికి నీరు చెరువులోకి చేరడంతో విషపూరి తమవుతున్నాయని ఆ నీటిని పూర్తిగా తొలగించాలన్నారు ఆ నీటిని గ్రామప్రజలు వినియోగించుకోవడం వల్ల వివిధరకాల చర్మవ్యాధులు వస్తున్నాయి., అలాగే ప్రతి సంవత్సరం వరదలు వచ్చినప్పుడు మట్టి కొట్టుకు రావడం వల్ల కొంతమేర చెరువు లోతు తగ్గుతున్నది కనుక చెరువులోని నీటిని పూర్తిగా తొలగించి చెరువులో ఉన్న సారవంతమైన మట్టిని పంట పొలాలకు రైతులు కి ఉచితంగా వినియోగించిన చర్యలు చేపట్టాలన్నారు.

# విపత్తుల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం

**పరిగి నవంబర్ 28 (ప్రభాత వార్త ):**



అవగాహన కల్పిస్తున్న ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం

జాతీయ విపత్తు ప్రతిస్పందనల దళం(ఎన్ డి ఆర్ ఎఫ్) స్థానిక ఉన్నత పాఠశాల,పరిగి నందు విపత్తులు సంభవించినపుడు మనం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎన్ డి ఆర్ ఎఫ్ ట్రూప్ ఇన్స్పెక్టర్ శ్రీ శాంతి లాల్, హెడ్‌కానిస్టేబుల్స్ శ్రీ రామకృష్ణ, శ్రీ పటేల్ , శ్రీ గంగాధర్, అలాగే వారి బృందసభ్యులు అరవింద్ రెడ్డి, ఖాదర్ మరియు ఇతరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విపత్తుల రకాలు , అవి సంభవించినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చాలా చక్కగా అర్థమయ్యే లాగ విద్యార్థులకు తెలియజేశారు. అలాగే గుండెపోటు, పాము కాటు, సమయాల్లో ఎలా వాటిని కొంతవరకు అదుపుచేయవచ్చో తెలియ చేసే విధానాన్ని తెలియజేశారు. వారు మరలా ఇంకోసారి ఈ పాఠశాలను సందర్శించి మరింత సమాచారాన్ని విద్యార్థులకు తెలియజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో, మండల విద్యాధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. పిల్లలు చాలా సంతోషంతో కృతజ్ఞత తెలిపి వారిని గౌరవంగా సాగనంపారు.

## ఎస్డబ్ల్యూపీసి కేంద్రం నిర్వహణపై శిక్షణ

హిందూపురం టౌన్ నవంబర్ 28 ప్రభాతవార్త



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ప్రజాప్రతినిధులు

హిందూపురం మండలం కిరికేర పంచాయతీ లోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణాన్ని పరిరక్షించడం, పచ్చదనాన్ని పెంపొందించడం పై ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు పంచాయతీరాజ్ అధికారులు, ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమాలు జరిగాయి. చివరి రోజు కిరికెరలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద చెత్త సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి వాటి నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్, పంచాయతీ కార్యదర్శి కెంచరాయప్ప, కిరికేర సర్పంచ్ భాగ్యమ్మ, మూర్తి, పిడిఓలు, గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.

## హరిజనోద్ధరణకు గట్టు వెంకటరమణప్ప చేసిన సేవలు చిరస్మరణీయం

- 127వ జయంతి వేడుకల్లో గాంధీ హరిజన హాస్టల్ కమిటీ సభ్యులు



గట్టు వెంకటరమణప్ప విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఉరవకొండ, నవంబరు 28 ప్రభాతవార్త

హరిజనోద్ధరణకు గట్టు వెంకటరమణప్ప చేసిన సేవలు చిరస్మరణీయమని గాంధీ హరిజన హాస్టల్ కమిటీ సభ్యులు అన్నారు. గట్టు వెంకటరమణప్ప 127వ జయంతిను పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని గాంధీ హరిజన హాస్టల్ ముందుగల గట్టు వెంకటరమణప్ప విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎస్సీలు ఉన్నతస్థాయికు చేరుకోవాలన్న మహాత్మా గాంధీ స్ఫూర్తితో 1933లో హరిజన పిల్లలకోసం హాస్టల్‌ను మొదలుపెట్టి వారికి మూడు పూటలా తిండిపెట్టి బట్టలు ఇచ్చారని కొనియాడారు. ఆయన ప్రారంభించిన హాస్టల్‌లో ఉండి చదువుకున్న ఎందరో ఎన్నో ఉన్నత పదవులు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు విశ్రాంత సీడీపీవో యం.రామాంజినమ్మ, జంపు వన్నూరుస్వామి, పాల్తూరు ఆనందరాజు, మీనుగ గోపాల్, యం.రామాంజినేయులు, కోనాపురం ఎర్రిస్వామి, లత్తవరం చంద్రశేఖర్, పోలేరు, పెద్ద ముష్టూరు రామకృష్ణ, ధనుంజయ, చిన్నముష్టూరు ఎర్రిస్వామి, మోపిడి వన్నూరుస్వామి, ఆమిద్యాల నారాయణస్వామి, గణేష్, మోపిడి ప్రసాద్, కొత్తకోట వీరప్ప, హోతూరు సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయులు మహాత్మా జ్యోతిరావు పూలే

- సీపీఐ కార్యాలయంలో ఘనంగా పూలే వర్ధంతి

ఉరవకొండ, నవంబరు 28 ప్రభాతవార్త



జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

మహాత్మా జ్యోతిరావు పూలే చిరస్మరణీయులను ఆయన అంటరానితం, కుల వ్యవస్థ నిర్మూలనతోపాటు మహిళోద్ధరణకు చేసిన కృషి నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.కేశవరెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పార్వతీ ప్రసాద్ అన్నారు. పట్టణంలోని ఐదుకల్లు సదాశివన్ భవనంలో శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిను ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రాకమునుపే నిరక్షరాస్యతను నిర్మూలించడానికి, సమాజంలో చైతన్యం నింపడానికి జ్యోతిరావు పూలే ఎంతో కృషి చేశారన్నారు. అందరూ సమానమని అంటరానితనం అమానుషమని, పురుషులతో పాటు స్త్రీలు కూడా చదువుకోవాలని అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు నిత్య స్మరణీయమన్నారు. సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి పాఠశాలలు నెలకొల్పి మహిళా విద్యను ప్రోత్సహించారన్నారు. జ్యోతిరావు పూలే తీసుకొచ్చిన అనేక సంస్కరణలు నేడు దేశం ప్రపంచ దేశాలతో పోటీపడేలా చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యం.బి.చెన్నరాయుడు, పార్టీ సీనియర్ నాయకులు గెన్నే మల్లేసి, పురిడి తిప్పయ్య, వజ్రకరూరు మండల కార్యదర్శి డి.సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటరును ఆధార్ సంఖ్యతో అనుసంధానించండి

- సమావేశంలో ఈఆర్‌వోను కోరిన రాజకీయ పార్టీల ప్రతినిధులు
- రాజకీయ పార్టీలు బీఎల్‌ఏల జాబితాలు అందించాలన్న ఈఆర్‌వో



ఈఆర్‌వో డి.తిప్పేనాయక్ ఆధ్వర్యంలో జరిగిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం దృశ్యం

ఉరవకొండ, నవంబరు 28 ప్రభాతవార్త

ప్రతి ఓటరును ఆధార్ సంఖ్యతో అనుసంధానించాలని అప్పుడే తప్పులులేని స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారవుతుందని రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరారు. పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, కేఆర్‌ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.తిప్పేనాయక్ అధ్యక్షతన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఈఆర్‌వో డి.తిప్పేనాయక్ మాట్లాడుతూ రాబోయే ఎస్ఐఆర్-2026 గూర్చి వివరిస్తూ ప్రతి బీఎల్‌వో ప్రతి ఇంటిని సందర్శించి ఎన్యూమరేషన్ ఫామ్ ప్రతి ఓటరుకు అందించి పూరించిన తరువాత తిరిగి తీసుకొని కొత్త ఓటరు జాబితాను తయారు చేయడం జరుగుతుందని వివరించారు. రాజకీయ పార్టీలు బీఎల్‌ఏల జాబితాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్‌వోలు, తహశీల్దార్లు ఎస్.మహబూబ్‌బాషా, నరేష్‌కుమార్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ వరప్రసాద్, సీనియర్ సహాయకులు అశ్వర్థనారాయణ, తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు ఎన్.విజయభాస్కర్, మోపిడి గోవిందు, పి.రాజేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఏ.సి.ఎర్రిస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోనియా శీనా, బీజేపీ నాయకులు యం.హరిప్రసాద్ చౌదరి, సీపీఐ పార్టీ నాయకులు యం.బి.చెన్నరాయుడు, జనసేన పార్టీ నాయకులు అచనాల కేశవ, బీఎస్పీ నాయకులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబరు 10న జరిగే సీపీఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

- విలేఖరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.కేశవరెడ్డి



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.కేశవరెడ్డి

ఉరవకొండ, నవంబరు 28 ప్రభాతవార్త

భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాలు డిసెంబరు 10వ తేదీన అనంతపురంలోని లలిత కళాపరిషత్‌తో జరుగుతాయని ఉత్సవాల్లో పార్టీ శ్రేణులు పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.కేశవరెడ్డి కోరారు. పట్టణంలోని స్థానిక ఐదుకల్లు సదాశివన్ భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన పార్టీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పార్వతీప్రసాద్, స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. బి.కేశవరెడ్డి మాట్లాడుతూ శతాబ్ది వేడుకల్లో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.జాఫర్ తదితరులు పాల్గొంటారన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో గడిచిన 100 సంవత్సరాల కాలంలో కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేసిన ఆణిముత్యాలు లాంటి కమ్యూనిస్టు యోధులను ఈ సందర్భంగా సన్మానించుకోవడం జరుగుతుందన్నారు. సీపీఐ పార్టీ దేశ స్వాతంత్ర్య పోరాటంలో అగ్రభాగాన నిలిచిందని ప్రజాస్వామ్య, లౌకిక, సామాజిక న్యాయం కోసం ఉద్యమిస్తూనే మత ఉన్మాద విధానాలను ఎండగట్టిందన్నారు భూస్వాములను ఎదురొడ్డి లక్షలాది ఎకరాల శివాయిజమ భూములను పేదలకు పంచిందన్నారు. ఉరవకొండ మండలం కౌకుంట్లలో నిర్వహించిన భూ పోరాటం చారిత్రాత్మకమని అన్నారు. సాగునీరు, తాగునీరు, సాగునీటి ప్రాజెక్టుల పూర్తికు, రాయలసీమకు కృష్ణా జలాలు తీసుకురావడానికి అనేక ఉద్యమాలను నిర్మించిందన్నారు. 1925లో ఆవిర్భవించిన సీపీఐ పార్టీను జిల్లాలో తరిమెల నాగిరెడ్డి, నీలం రాజశేఖర్‌రెడ్డి తదితరులు బలోపేతం చేశారన్నారు. 1948లో పార్టీ తొలి జిల్లా మహాసభ ఉరవకొండలో జరిగిందని వివరించారు. ఉరవకొండ ప్రాంతానికి చెందిన రాకెట్ల నారాయణరెడ్డి, ఛాయాపురం రంగన్న, కోటిరెడ్డి లాంటి ఎంతోమంది యోధులు పేదల పక్షాన పోరాడారన్నారు. నియోజకవర్గంలో 49 మంది కమ్యూనిస్టు ఉద్యమంలో పని చేసిన ఆణిముత్యాల కుటుంబాలను గుర్తించడం జరిగిందని వారిని శతాబ్ధి ఉత్సవాల్లో సన్మానించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యం.బి.చెన్నరాయుడు, పార్టీ సీనియర్ నాయకులు గెన్నే మల్లేసి, పురిడి తిప్పయ్య, వజ్రకరూరు మండల కార్యదర్శి డి.సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ మంజూరు జీఓ విడుదలపై తేదేపా నాయకులు హర్షం

- చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

అగళి, నవంబర్ 28 ప్రభాతవార్త

జిల్లాలోనే అత్యంత వెనుకబడిన మడకశిర నియోజకవర్గానికి రెవెన్యూ డివిజన్ (ఆర్‌డిఓ ఆఫీస్) మంజూరుచేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్‌లు జీఓ విడుదల చేయడంపై కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆర్డిఓ ఆఫీసు జీఓ విడుదల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రెవెన్యూ డివిజన్ మంజూరుకు విశేషంగా కృషి చేసిన ఎమ్మెల్యే ఎంఎస్.రాజు రాష్ట్ర టిడిపిఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామికి ధన్యవాదాలు మండల టిడిపి నాయకులు తెలిపారు. రెవెన్యూ డివిజన్ మంజూరు సందర్భంగా జడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా మారుమూల ప్రాంతంలో రెవెన్యూ సమస్యలను ఎదుర్కొంటూ సమస్యల పరిష్కారాలకు పెనుకొండ, అనంతపురం, పుట్టపర్తికి వెళ్లి వ్యయప్రయాసాలు కూర్చారని, రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి అవిరలంగా కృషి చేసి రెవెన్యూ డివిజన్ సాధించడంపై మండల టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రేణుకా కామరాజు, కన్వీనర్ తిప్పేస్వామి, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ శివరాములు, నాయకులు డీలర్ రాజన్న, రమేష్, మల్లేష్, టిపుడి రాజన్న, హేమంత్, హరీష్, శివన్న, లింగరాజు, జయరామ్, బసవరాజు, ఏటిఎం కరియన్న, భూతరాజు, రవి, మంజునాథ్, భూతన్న, సురేష్, నందీష్ తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయునికి ఘన సన్మానం

అగళి, నవంబర్ 28 ప్రభాతవార్త



సన్మానం చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని హెచ్‌డి హల్లి తాండాలో పని చేస్తున్న ఎంటిఎస్ టీచర్‌గా పని చేస్తున్న శ్రీనివాసులు పదవీ విరమణ పొందారు. పిల్లలకు చక్కగా పాటాలు బోధించి మంచి విద్యా బుద్దులు నేర్పారని, పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయునికి ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు, ఉపాధ్యాయ బృందం శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## మహాత్మా జ్యోతిబా పులేకు నివాళి

రామగిరి, నవంబర్ 28 ప్రభాతవార్త



మహాత్మా జ్యోతిబా పులే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

సామాజిక తత్వవేత్త, సంఘసంస్కర్త, దళిత ప్రజల ఉద్ధరణకు భారతదేశంలో తొట్టతులి బీజం వేసిన మహోన్నతుడు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చేత మహత్ముడిగా కొనియాడబడిన "మహాత్మ జ్యోతిబా పూలే" వర్ధంతిని పురస్కరించుకుని పేరూరు గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఆయనకు ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రమేష్ మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిబాపూలే సంస్కరణలు నేటికీ ఆచరణీయం అని తెలియజేస్తూ.. ఆయన సేవలకు కృతజ్ఞతగా ఆంధ్రప్రదేశ్‌లోని బీసీ గురుకులాలకు ఆయన పేరునే స్థాపించబడ్డాయని తెలియజేశారు. సభలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని జ్యోతిబా చిత్రానికి పుష్పాంజలి ఘటించారు.

## పచ్చని చెట్లు నరికి వేయడమేనా...! కూటమి ప్రభుత్వ సంస్కృతి...?.

కక్ష సాధింపు చర్యలు చేస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు.. మాజీ ఎమ్మెల్యే సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి కూటమి నాయకులకు హెచ్చరి



నరికి వేసిన చెట్లను పరిశీలిస్తున్న కేతిరెడ్డి సోదరుడు వెంకటకృష్ణారెడ్డి

ధర్మవరం రూరల్ నవంబర్ 28 ప్రభాతవార్త

పచ్చని చెట్లను నరకడమేనా.. కూటమిపాలన సంస్కృతి అని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి కూటమి నాయకులపై ధ్వజమెత్తారు. శుక్రవారం సత్యసాయి జిల్లా ధర్మవరం మండలం ముచ్చరామి లో వైయస్సార్ సిపి కార్యకర్త రామ్మోహన్ రెడ్డికి చెందిన నరికిన మామిడి చెట్లను తోటను మాజీ ఎమ్మెల్యే సోదరుడుతో వెంకట కృష్ణారెడ్డి తో పాటు ఆ గ్రామ సర్పంచ్ సురేష్ రెడ్డి వైఎస్సార్ సీపీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర అటవీ శాఖ మంత్రి మొక్కలు నాటండి పచ్చదనం పెంపొందించాలని గొప్పలు చెబుతూ రాష్ట్ర పర్యటన చేస్తుంటే పెంచిన మొక్కలను చెట్లను నరికి వేయడం పనిగా కూటమి నాయకులు కార్యకర్తలు పెట్టుకుని కక్ష సాధింపుకు పాల్పడుతున్నారని ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో కక్షలు రచ్చలు అక్రమాలు దౌర్జన్యాలు కబ్జాలు వంటి వాటిని ప్రోత్సహించే విధంగా రేగాటిపల్లి గ్రామానికి చెందిన జనసేన నాయకుడు ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు జనసేన నాయకుడు చేస్తున్నటువంటి అక్రమాలు క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకుంటే రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కి తెలుస్తోందని ఆయన తెలియజేశారు. ప్రస్తుతం రైతుకు జరిగిన అన్యాయాన్ని ఎవరు బరిస్తారని కూటమి ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. జనంలోకి వస్తే సమస్యలు తెలుస్తాయన్నారు. పోలీస్ యంత్రాంగం కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధారంతో చూపిన కేసులు నమోదు చేయకపోవడం దారుణమన్నారు. ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని కూటమినేతలకు ఆయన హెచ్చరించారు. బాధిత రైతు పొలాన్ని పరిశీలించి అన్ని విధాలుగా అండగా ఉంటామని, బాధిత కుటుంబానికి వైఎస్సార్ సీపీ నాయకుడు కేతిరెడ్డి వెంకట కృష్ణారెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ నల్లపురెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## మద్దనకుంట, ఉదుగూరులో రైతన్న నీకోసం కార్యక్రమం



రైతన్న నీకోసం కార్యక్రమం దృశ్యం

అమరాపురం నవంబర్ 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని మద్దనకుంట, ఉదుగూరు గ్రామాలలో రైతన్న నీకోసం కార్యక్రమాన్ని శుక్రవారం మండల వ్యవసాయ అధికారి మంజునాథ సమక్షంలో టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి మరియు మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు నాయకులు యంజారప్ప,రవి ప్రకాష్ బూత్ కన్వీనర్ ఈరలింగప్ప లు పాల్గొన్నారు. అదేవిధంగా ఉలవల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా రైతన్న మీ కోసం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ దాదా పీర్,,మండల క్లస్టర్ కో కన్వీనర్ చెన్నప్ప, మాజీ సర్పంచ్ ప్రకాష్, శకునప్ప,టిడిపి కన్వీనర్ ఆనంద్, మాజీ డీలర్ శ్రీనివాస్, చెన్న బసప్ప, వివేక్, మాజీ డీలర్ నాగరాజ్, మంజునాథ్ ఆనందప్ప తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మిక సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక



నూతన చేనేత కార్మిక సంఘం మండల కమిటీ కి ఎన్నికైన వారు

సోమందేపల్లి నవంబర్ 28 ప్రభాతవార్త

చేనేత కార్మికుల సమస్యలు గుర్తింపు వాటి పరిష్కారం భవిష్యత్ లో మరింత దీర్ఘకాలిక పోరాటాలు నిర్వహించడం కోసం మండల విస్తృత సమావేశం మండల కేంద్రంలోని పాత హై స్కూల్ గ్రౌండ్ నందు మండల నాయకులు మాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సమావేశానికి చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు శీబీ భాషా, ఖాదర్ భాషా, హరి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ భాష మాట్లాడుతూ చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగా తక్షణం 25 వేల రూపాయలు నేతన్న నేస్తం ఇవ్వాలి , నేతన్నలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు ప్రభుత్వ ఉత్తర్వులు తక్షణం అమలు చేయాలి , ఇళ్ల స్థలాలు ముద్రా రుణాలు చేనేత కార్మికులకు అమలుకు చర్యలు తీసుకోవాలి అదేవిధంగా 11 రకాల చేనేత రిజర్వేషన్ చట్టాలను అమలుకు ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని లేనిపక్షంలో రాబోవు కాలంలో చేనేత కార్మికులను ఏకం చేసి భవిష్యత్తు కార్యాచరణ నిర్వహించడానికి చేనేతల మరిన్ని కష్టాలను గుర్తించడానికి చేనేతల ఐక్యత కోసం 28 మందితో మండల కమిటీని ఏర్పాటు చేసి మండల అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులుగా మాబూ, నేసే నాగరాజు, షబ్బీర్ ఖాన్ లను ఏకగ్రీవంగా ఎన్నిక చేసుకున్నారు జ్యోతిబా పూలే వర్ధంతి చేనేత కార్మిక సంఘం మండల కమిటీ ఎన్నిక అనంతరం జ్యోతిబాపూలే వర్ధంతిన్ని జిల్లా సహాయ కార్యదర్శి శ్రీదేవి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం . వర్ధంతి సభను ఉద్దేశించి చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శీబీ భాష మాట్లాడుతూ లింగ వివక్షణ వ్యతిరేకిస్తూ సమానత్వం కోసం లింగ విభేదాలు లేకుండా అందరూ చదువుకోవాలని ప్రతిన భూమిన మహోన్నత వ్యక్తి జ్యోతిబాపూలే అని ప్రశంసించారు. జ్యోతిబాపూలే సంఘసంస్కర్త అని వారి జీవన విధానం ఆశయాలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. వారి ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కంకణం కట్టి పోరాడినప్పుడే నిజమైన నివాళులని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెద్దన్న, బెస్త కిష్టప్ప , సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొండా వెంకటేశులు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నాగభూషణం, స్థానిక నాయకులు ఊటుకూరు కిష్టప్ప, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, కెవిపిఎస్ మండల నాయకులు గోవిందప్ప, నూతనంగా ఎన్నికైన చేనేత కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు బి శ్రీనివాసులు, అన్వర్ భాష, కుమ్మరి కిష్టప్ప, సుధాకర్, రామాంజి, హరి, జయప్ప, సంజీవప్ప తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

నాటి పోరాటం నేటి సాకారం

రెవెన్యూ డివిజన్ మంజూరుతో సంబరాలు



సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

మడకశిర టౌన్ నవంబర్28 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాల కోసం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకున్న నేపథ్యంలో టిడిపి నేతలు సంబరాలు చేసుకున్నారు.అమరాపురం బస్టాండ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ శ్రేణులు బాణాసంచా పేల్చి ముఖ్యమంత్రి చిత్రపటానికి నేతలు పాలాభిషేకం నిర్వహించారు. గత రెండు రోజుల క్రితం మంత్రివర్గ సమావేశంలో రాష్ట్రంలో మూడు కొత్త జిల్లాల ఏర్పాటు, ఐదు రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు అంగీకారం తెలిపి దానికి సంబంధించిన ప్రిలిమినరీ నోటిఫికేషన్ 27వ తేదీన విడుదల చేశారు.దీంతో నేడు ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. గతంలో మడకశిర నియోజకవర్గంలోని మడకశిర, రొల్ల, అగలి, అమరాపురం, గుడిబండ మండలాలకు చెందిన ప్రజలు రైతులు ఏదైనా భూ సమస్యలు, జనన ధ్రువీకరణ పత్రాలు రికార్డులలో లేకపోతే వాటిని తీసుకోవడానికి పెనుగొండ రెవెన్యూ డివిజన్ కేంద్రానికి వెళ్లి అక్కడ దానిని పొందవలసి ఉండేది. అంతేకాక ఆ రెవిన్యూ డివిజన్ కేంద్రం మడకశిర నియోజకవర్గ ప్రాంత ప్రజలకు దాదాపు 80 కిలోమీటర్ల దూరం కావడంతో మడకశిరలోని రెవెన్యూ డివిజన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని చాలా కాలం నుండి ఈ ప్రాంత ప్రజలు కోరుతుండడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మడకశిర పర్యటనకు విచ్చేసినప్పుడు స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని పోయి రెవెన్యూ డివిజన్ కేంద్రాన్ని ఏర్పాటు కోరారు. . ఫిబ్రవరి 2022 లో అప్పటి ప్రతిపక్ష పార్టీ నేత మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు జిల్లాల విభజన జరిగిన సందర్భంగా హిందూపురం జిల్లాగా ప్రకటించకుండా పుట్టపర్తిని ప్రకటించిన నేపథ్యంలో తెరపైకి ఈ అంశాన్ని గుండుమల తిప్పేస్వామి తీసుకువచ్చారు.తాజాగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మాజీఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మరో మారు డివిజన్ ఏర్పాటు కోసం డిమాండ్ చేయడం నేడు అది సహకారం కావడం విశేషం దేంతో నియోజకవర్గం ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారు ఎందుకంటే వ్యవసాయ ఆధారమైన ప్రాంతంలో ఎక్కువగా భూ సమస్యలు పరిష్కారం కోసం ఆర్డీవో కార్యాలయానికి వెళ్లాలన్న ఎంతో వ్యయ ప్రయాసలకు లోను కావలసిన పరిస్థితులో ఆర్డిఓ కార్యాలయం మంజూరు కావడం పట్లహర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలోనే నేడు ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ,మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, ఆ పార్టీకి చెందిన నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి నియోజకవర్గ ప్రజల తరఫున రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రెవిన్యూ శాఖ మంత్రి అనగానిసత్యప్రసాద్, పలువురు ఉన్నత స్థాయి అధికారులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. వేసి సాధ్యసాధ్యాలను పరిశీలించి మంత్రివర్గ సమావేశంలో ఏకగ్రీవంగా అంగీకారం చేసి మడకశిరలో రెవిన్యూ డివిజన్ కేంద్రం ఏర్పాటు చేయడానికి ఉత్తర్వులు జారీ చేయడంతో శుక్రవారం రాష్ట్ర ఒక్కలిగాకార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆ పార్టీకి చెందిన నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి నియోజకవర్గ ప్రజల తరఫున రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రెవిన్యూ శాఖ మంత్రి అనగానిసత్యప్రసాద్, పలువురు ఉన్నత స్థాయి అధికారులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## పావగడకు బైపాస్ రోడ్డు మంజూరు

- ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్

పావగడ, నవంబర్ 28 ప్రభాతవార్త



అరసికెరె గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్

పావగడకు బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూ.135 కోట్ల నిధులు మంజూరైనట్లు స్థానిక ఎమ్మెల్యే తుముల్ అధ్యక్షుడు డిసిసి బ్యాంక్ డైరెక్టర్ హెచ్.వి.వెంకటేష్ తెలిపారు. శుక్రవారం తాలూకాలో వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించి అరసికెరె గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పావగడకు బైపాస్ రోడ్డు నిర్మాణానికి 135 కోట్ల రూపాయలు మంజూరు అయిందని త్వరలోనే భూముల సేకరణ చేపట్టి రెండు నెలల లోపు పనులను ప్రారంభిస్తామని తెలిపారు. నాగలమడక సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నిర్మాణానికి కూడా త్వరలోనే భూమి పూజ నిర్వహించనునట్లు తెలిపారు. తాలూకాలోని వీఎస్ఎస్ఎన్ సొసైటీలకు ప్రతి సొసైటీకి రూ.2 కోట్లు అదనంగా మంజూరు చేయాలని డిసిసి బ్యాంక్ అధ్యక్షుని దృష్టికి తీసుకెళ్లామని అధ్యక్షులు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీకి నూతన భవనాలను నిర్మించ తలపెట్టినట్లు తెలిపారు. తాలూకాలో అనేక అభివృద్ధి పనులు చేపట్టి పావగడ తాలూకా సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తాలూకు పంచాయతీ ఇఒ ఉత్తమ్, గ్యారెంటీ యోజన పథకం తాలూకా అధ్యక్షులు పాపన్న, వాగేష్, టీపీపీ సీఎంఎస్ ఉపాధ్యక్షులు వీరభద్రయ్య, అరసికేరే గ్రామపంచాయతీ అధ్యక్షుడు గోపాలకృష్ణ, పిడిఓ కిషోర్ లాల్ సింగ్ తదితరులు ఉన్నారు.

## పంచాయతీలు పరిశుభ్రతకు చర్యలు చేపట్టండి



శిక్షణలో మాట్లాడుతున్న ఎంపీడీఓ నరసింహనాయుడు

బత్తలపల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త

గ్రామ పంచాయతీలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ నరసింహనాయుడు పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం నందు చివరి రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు వినియోగించిన పొడి చెత్త. తడి చెత్తను సేకరించి దాని ద్వారా ఎరువును తయారు చేయడంపైన, ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లను సేకరించి వాటిని రోడ్లకు వినియోగించడంపైన, ప్రతి గ్రామంలోనూ, ఇంటి పరసరాల్లో మొక్కలు నాటించడం తదితర అంశాల పైన వివరించారు. ఈ మూడు అంశాలపైన పంచాయతీలోని సర్పంచులు, కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని సూచించారు. అదేవిదంగా పారిశుద్ధ్య కార్మికులు వాటిని జాగ్రత్తగా సేకరించాలని సూచించారు. ఆనంతరం దంపెట్ల, డి.చెర్లోపల్లి, ఆప్పరాచెరువు పంచాయతీ కార్యదర్శులు భారతి, నారాయణస్వామి. అనిల్కుమార్ టీఓటీలుగా వ్యవహరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఉప మండల పరిషత్తు అభివృద్ధి అధికారి క్రిష్టప్ప, గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్లు. సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

